# అపరాధి?

శాంతా సూరళప్ప

రాత్రి రెండు గంటల సమయం.

మద్రాసులోని అరంబాకం పోలీస్ స్టేషన్.

ఫోన్ రింగ్ అవ్వటంతో డ్యూటీలో ఉన్న కుర్ర సబ్ ఇన్‌స్పెక్టర్ చదువుతున్న ఇంగ్లీషు నవల పక్కన పెట్టి కుర్చీలోంచి ముందుకు వంగుని రిసీవర్ ఎత్తాడు.

"హలో! పోలీస్ స్టేషన్..." అటు నుండి వినిపించింది.

"ఎస్...! ఇన్‌స్పెక్టర్ సెంథిల్ స్పీకింగ్.." చెప్పాడు.

అవతలి వ్యక్తి చెపుతున్న విషయం విని ఎలర్టయ్యాడు సెంథిల్. అతడు చెప్పటం ముగియగానే "అయిదు నిముషాల్లో అక్కడుంటాం" చెప్పి ఫోన్ పెట్టేసి కుర్చీలోంచి లేచాడు.

కానిస్టేబుల్ జీప్‌తో సహా సిద్ధంగా ఉండటంతో ఎస్సై ఎక్కిన అయిదు నిముషాల్లో జీప్ అక్కడికి రెండు కి.మీ. దూరంలో ఉన్న ఆండాళ్‌నగర్ చేరుకుంది.

'భవాని అమ్మన్ కోయిల్' దగ్గర్లో ఓ ఇంటి ముందు పచ్చని తోరణాలతో రంగు దీపాలతో వెలుగుతున్న పెళ్లి పందిట్లో ఆగింది జీప్.

పందిట్లో పెద్ద సందడి లేదు.

ముహూర్తానికి ఇంకో రెండు గంటలు వ్యవధి ఉండటంతో పెళ్లి కొచ్చిన బంధువు లంతా ఓ కునుకు తీస్తున్నారు. ఎక్కడా చోటు దొరకని వాళ్లు పందిట్లోనే అక్కడక్కడా కునుకుపాట్లు పడుతున్నారు.

సన్నగా అయిదడుగుల పదంగుళాల పొడవున్న ఓ మధ్య వయస్కుడు ఎదురెళ్లి ఎస్సైని రిసీవ్ చేసుకున్నాడు.ఆ అయిదు నిమిషాల ఆలస్యాన్నే భరించలేనట్టు టెన్షన్‌గా ఉన్నాడు.

సెంథిల్ జీప్ దిగుతూ రిసీవ్ చేసుకు న్నతని వేపు నిశితంగా చూశాడు.

మూతికి మీసాల్లేకుండా కళ్లకు గంతల్లాంటి అద్దాలతో గుర్రం షేప్‌లో ఉన్న అతడి దొంగ మొహం చూసి సెంథిల్‌కి అంత మంచి భావం కలగలేదు. కాకిలా నల్లటి నలుపుతో అప్పుడే కలకత్తా నుండి దిగిన స్మగ్లర్‌లా ఉన్నా డా వ్యక్తి.

"యూ ఆర్ ఫ్రం కలకత్తా?" ఎందుకో అడగా లనిపించి అడిగాడు సెంథిల్.

"యూ ఆర్ నియర్లీ కరెక్ట్ సర్. అయాం ఫ్రం ఖరగ్‌పూర్" దొంగ ఇంగ్లీషులో చెప్పా డా వ్యక్తి.

తన ఊహ అంత తప్పుకానందుకు అతడి వేపు మరోసారి చూసి తల పంకించి ముందుకు నడుస్తూ అడిగాడు సెంథిల్.

"మీ పేరు?"

"జ్యోతి ప్రకాష్." చెప్పా డా వ్యక్తి.

"మీరేనా ఫోన్ చేసింది?"

"ఎస్ సర్."

పోలీస్ జీప్ ఆగటం చూసి నిద్రాభంగం అయిన కొందరు ఎస్సైని అనుసరించబోతే కానిస్టేబుల్స్ అడ్డుకున్నారు.

తనని అనుసరించి వస్తున్న వ్యక్తి దగ్గర నుండే ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టాడు సెంథిల్.

"ఈ సంఘటనకు మీకు సంబంధం ఏమిటి?" ఎస్సై అడిగిన తీరుకు ఆ వ్యక్తి ఆందోళనగా చూశాడు.

అతడి మొహంలోని భావాలనే చదువుతూ "ఐ మీన్ ఇక్కడ మీ స్టేటస్ ఏమిటని? మామూలుగా గెస్ట్‌గా వచ్చారా లేక..." ఎస్సై అడగా లనుకున్నదేమిటో అర్థమయినట్టుగా జవాబిచ్చా డా వ్యక్తి.

"బ్రయిడ్ మా సిస్టర్ డాటర్ సర్."

"కజినా?" కావాలనే అడిగాడు సెంథిల్.

"కాదు, సర్! ఓన్."

"మీకు పెళ్లయిందా?" అతడి వేపు మరోసారి చూసి అడిగాడు సెంథిల్.

"ఎస్ సర్! టు చిల్డ్రెన్ ఆల్సో!"

"ఏజ్ ఎంత?"

"ఫార్టీ టు సర్."

"మీది కాదు. పిల్లలది."

"పెద్ద పాప సెవెన్, చిన్నపాప ఫైవ్."

"లేట్ మ్యారేజా?"

"అ... వును. సర్." ఇబ్బంది పడ్డా డా వ్యక్తి.

పందిరికి ఇంటికి వెనుక పెట్టి ఉన్న ఓ ప్రదేశం వేపు టార్చిలైటు చూపిస్తూ ఎస్సైని తీసుకెళ్లాడు జ్యోతిప్రకాష్.

ఒక చోట పూల మొక్కల మధ్య పెళ్లికూతురు అలంకరణలో ఓ పాతికేళ్ల యువతి శవమై పడి ఉంది. కనుగుడ్లు బయటకు పొడుచుకొచ్చి చూపరులకు ఝడుపు పుట్టించేట్టుం దామె వదనం. శరీరంలోనూ చీర కట్టులోనూ ఉన్న నాజూకుతనంతో ఆమె ఓ మాదిరి అందగత్తె కోవకే వస్తుంది. కనీసం డిగ్రీ అయినా చదివుండొచ్చని ఆమెను చూడగానే అర్థమవుతుంది. ఆమె ధరించిన ఖరీదైన పట్టుచీర పైట కొంగుతోనే గొంతు బిగించబడి చంపబడ్డదని మెడ భాగం చూడగానే గ్రహించేశాడు సెంథిల్. మిగతా ఆమె శరీరం అంతా ఎక్కడా ఏం చెక్కు చెదరలేదు - ధరించిన నగలతో సహా.

జ్యోతిప్రకాష్ చేతిలోంచి టార్చ్‌లైటు తీసుకుని చుట్టూ పరిసరాల వేపు ఫోకస్ చేశాడు సెంథిల్.

వెనుక కొంత దూరంలో ఫాలో అయి వచ్చిన జనం అప్పుడే ఆ దృశ్యాన్ని చూస్తున్నట్టు హాహాకారాలవ్వటం గమనించాడు సెంథిల్. ముందుకు రాబోయిన జనాన్ని అడ్డుకుంటున్నారు కానిస్టేబుల్స్. ఉన్నట్టుండి పెద్ద పెట్టున ఇంట్లోంచి ఏడుపులు వినిపించాయి. పెళ్లికూతురు చనిపోయిన విషయం ఎవరో మోసినట్టున్నారు. ఒక్కసారి పందిరంతా గందరగోళంగా తయారయ్యింది. మృతురాలి తల్లి దండ్రి దగ్గర బంధువులు శవం వైపుగా ఏడుస్తూ దూసుకురాబోతుంటే వాళ్లని ఆపటానికి కానిస్టేబుల్స్‌తో పెళ్లి కొచ్చిన బంధువులు కూడా సహకరిస్తున్నారు.

చేతిలోని టార్చ్‌లైట్ ఆఫ్ చేశాడు ఎస్సై.

ఒక్కసారి అక్కడంతా చీకటి చోటు చేసుకుంది. కళ్లు కొద్దిగా చీకటికి అలవాటుపడ్డాక చూశాడు. ఆ ప్రదేశం అంతా మసక వెలుతురు పరచుకుంది. ఆ వెలుతురులో అక్కడున్న వారికి ఒకరికొకరు తప్పితే ఇంట్లోనూ, పందిట్లోనూ లైట్ల మధ్య ఉన్న వాళ్లకి అక్క డెవరున్నదీ కనిపించదని నిర్ధారించుకున్నాడు సెంథిల్.

ఓ కానిస్టేబుల్ పెళ్లి పందిట్లో వాడిన ఓ ఫ్లడ్ లైటును అక్కడికి మార్పించాడు. ఆ వెలుగులో సంఘటనా స్థలాన్ని సూక్ష్మంగా పరిశీలించాడు ఎస్సై. అక్కడ కొద్దిగా పెనుగులాట జరిగినట్టుగా విరిగిన పూల మొక్కలు, మా అడుగుభాగపు అచ్చులు కనిపించాయి. మా ముద్రల వేపు పరిశీలనగా చూశాడు సెంథిల్. 'ప్యూమా' ఇంగ్లీషులో తిరగబడి ఉన్న అక్షరాలు కనిపించాయి. వెంటనే అక్కడున్న బంధువుల్లో ఆ కంపెనీ మాస్ వేసుకొచ్చిన వాళ్ల అడ్రసులు తీసుకోమని సూచన లిచ్చి ఓ ఇద్దరు కానిస్టేబుల్స్‌ని పంపించాడు. అవికాక హవాయ్ చెప్పుల గుర్తులు కొన్ని కనిపించాయి. జ్యోతిప్రకాష్ కాళ్ల వేపు చూశాడు అతడి కాళ్లకు హవాయ్ చెప్పు లున్నాయి.

"ఈ ముద్రలు మీ చెప్పులవేనా?" అడిగాడు సెంథిల్.

"అవును సర్. లత కనిపించటంలేదని తెలిసి వెతకటం కోసం ఈ వెనుక భాగానికి వస్తే..." ఆగాడు జ్యోతిప్రకాష్.

చెప్పమన్నట్టు చూశాడు సెంథిల్.

"కాళ్ల కేదో తగిలినట్లయ్యి అనుమాన మొచ్చి ఇంట్లోని కెళ్లి టార్చిలైటు తెచ్చి చూసి వెంటనే రోడ్డు చివర నున్న టెలిఫోన్ బూతు నుండి మీకు ఫోన్ చేశాను!" చెప్పాడు జ్యోతిప్రకాష్.

"ఇంట్లో ఫోన్ లేదా?" అడిగాడు సెంథిల్.

"ఉంది సార్ . ఇంట్లోంచి చేస్తే అందరికీ తెలిసి సంఘటనా స్థలం చిందరవందరై ఆధారం



దొరక్కుండా పోతుందని..." తను తెలివిగా తీసుకున్న నిర్ణయానికి ఇన్స్పెక్టర్ నుండి మెచ్చుకోలు కోసం చూశాడు జ్యోతిప్రకాష్.

"మీ రొక్కరే ఇటెందు కొచ్చారు?" సూటిగా అడిగాడు.

జ్యోతిప్రకాష్ మొహం మ్లానమవ్వటం సెంథిల్ చూపుని దాటిపోలేదు.

"లత కనిపించటం లేదన్న విషయం బయట కొచ్చి బంధువుల్లోని పొక్కకుండా మాలో మేమే తర్జనభర్జన పడుతూ మనిషి వేపు వెతకపోతే...'

"మేము అంటే.."

'నేను,. అక్క, బావ."

"మృతురాలు కనిపించక అప్పటికి ఎంత సేపయ్యింది?"

"ఇరవై ముప్పయి నిముషాలు సర్. అక్కడున్న వాళ్లతో బాత్‌రూంకి వెళ్తానని చెప్పి వెళ్లిన మనిషి అంతసేపటి వరకూ కనిపించకపోతే అనుమాన మొచ్చి మనిషివేపు...."

"మృతురాలికి మీ రొక్కరేనా మేనమామ?"

"లేదు. నా పైన మరో ముగ్గురు బ్రదర్స్ ఉన్నారు."

"వాళ్లెవరూ పెళ్లికి రాలేదా?"

"వచ్చారు."

'మృతురాలి తల్లి దండ్రి కాక అదనంగా మీ కొక్కరికే ఆమె కనిపించటం లేదన్న విషయాన్ని గుట్టుగా వుంచవలసిన అవసరం?"

"లతకు సంబంధం చూసి పెట్టింది నేనే."

"ఈ పెళ్లి మృతురాలికి ఇష్టంలేదా?" అడగా లనిపించి అడిగాడు సెంథిల్.

జ్యోతిప్రకాష్ మాట్లాడలేదు.

"ఏదైనా లవ్ ఎఫైర్ ఉందా?" అతడినే గమనిస్తూ అడిగాడు సెంథిల్.

జ్యోతిప్రకాష్ ఇబ్బందిగా చూశాడు.

"మీ పిల్లల ఏజ్‌ని బట్టి మీ భార్యకి కూడా మృతురాలి వయసే ఉంటుం దనుకుంటాను. మృతురాలిని మునుపు మీరు పెళ్లి చేసుకో లనుకోవడం కాని, లేదా మీ మధ్య ఏమైనా ఎఫై నడవటం కాని..." అతడి మొహంలోనికి చూస్తు అడిగాడు సెంథిల్.

'నే... నే లతకు నాతో అలాంటి అఫైర్ ఏమీ లేదు.' గాబరా పడ్డాడు జ్యోతిప్రకాష్.

'మీతో లేదంటే ఇంకెవరితోనైనా ఉందనే కదా. చెప్పండి.. లేదంటే మిమ్మల్ని అనుమానించవలసి వస్తుంది.' అతడిని స్టడీ చేసినట్టుగా అన్నాడు ఎస్సై.

జ్యోతిప్రకాష్ ఇబ్బందిగా చూశాడు.

"మీకు తెలిసినంతవరకూ నిజాన్ని దాచొద్దు. దాస్తే మీరే నేరస్తు లవుతారు." హెచ్చరించాడు ఎస్సై.

అంత చెప్పెయ్యటానికే నిర్ణయించుకున్నట్టుగా కనిపించాడు జ్యోతిప్రకాష్.

ఈలోగా అక్కడికి చేరిన ఫోరెన్సిక్ స్క్వాడ్ ఫోటోలు, వేలిముద్రలు తీసుకునేందుకు ఎవరి పనిలో వాళ్లు లీనమయ్యారు.

ఫోరెన్సిక్ స్క్వాడ్ పని ముగిశాక శవాన్ని పోస్టుమార్టంకి తరలించి జ్యోతిప్రకాష్‌తో ఇంట్లోకి నడిచాడు ఎస్సై.

ఏభై యేళ్ల పైబడి ఉన్న ఓ ఆరడుగుల ఆజానుబాహుడ్ని మృతురాలి తండ్రిగా పరిచయం చేశాడు జ్యోతిప్రకాష్. ఆ పెద్దాయన మొహంలో గాంభీర్యం ఉన్నప్పటికీ జరిగిన సంఘటనకు చలించిపోయినట్టుగా అతడు కూర్చుండిపోయిన భంగిమే చెప్తుంది. పైగా అతడిదంతా మేకపోతు గాంభీర్యం అని చెప్పటాని కన్నట్టు పక్కనే అతడిని డామినేట్ చేస్తూ మృతురాలికి తల్లిగా కాక అక్కలా కనపడటానికి తాపత్రయపడుతున్న దుస్తుల్లో అతడి భార్య.. అంత దుఃఖ సమయంలోనూ ఉక్కులాంటి వదనంతో... డబ్బు దర్పం ఆవిడలో బాగా కనిపిస్తుంది.

సెంథిల్ తనతో ఉండిపోయిన కానిస్టేబుల్ వేపు చూడటంతో ఆ గదిలో ఉన్న మిగతా అందరినీ బయటకు పంపించి లోపలికి ఎవ్వరికీ పోనివ్వకుండా బయట కాపలా నిల్చున్నాడు.

"ఇందా కేదో చెప్పబోయారు?" జ్యోతిప్రకాష్‌ని అడిగాడు సెంథిల్.

అక్క, బావ వేపు ఓ సారి చూసి జ్యోతిప్రకాష్ చెప్పసాగాడు.

"సంవత్సరం క్రితం మా బావ లతకు ఓ సంబంధం నిశ్చయించబోతే లత తను చిన్నప్పటి నుండి పక్కింటి అబ్బాయిని ప్రేమిస్తున్నానని, పెళ్లంటూ చేసుకుంటే అతడినే చేసుకుంటానని నిశ్చయంగా చెప్పెయ్యటంతో తాము కన్ను చేరవేస్తే అతడితో లేచి వెళ్లిపోయి తమకు తలవంపులు తెస్తుందని ముందు జాగ్రత్తగా అక్కయ్య నన్ను పిలిచి నాతో ఆలోచించి చివరికి ప్లేస్ మారిస్తే ప్రేమ మరుస్తుందని మాలో మేం నిర్ణయించుకుని లతను నా వెంట తీసుకుపోయి సంవత్సరకాలం మా బంధువుల మధ్య తిప్పి మెల్లమెల్లగా డబ్బు, హోదా ఆశ చూపించి ప్రేమ మాట ఎత్తకుండా చేసి నాకు తెలిసిన బంధువుల కుర్రాడితో మ్యాచ్ ఫిక్స్ చేసి పెళ్లికి పది రోజుల ముందే తీసుకొచ్చా నిక్కడికి."

జ్యోతిప్రకాష్ చెప్పింది నిజమే అన్నట్టున్నాయి మిగతా ఇద్దరి వదనాలు.

"పక్కింటి అబ్బాయంటే చిన్నప్పటి నుండి అతడిని గూర్చి మీకు తెలిసే ఉంటుందిగా. ఏమిటి అభ్యంతరం?" మృతురాలి తండ్రి వేపు చూశాడు సెంథిల్.

పెద్దాయన ఏదో చెప్పబోయేంతలో అతడి భార్య నోరు విప్పింది.

"ఆ కుర్రాడికి సరైన ఉద్యోగం లేదు. పైగా కేస్ట్ కూడా ఒకటి కాదు."

'కామన్ కాజ్' అనుకుంటూ, "అతడిపై మీ కేమైనా అనుమానం ఉందా?" అడిగాడు సెంథిల్.

ఎవరూ మాట్లాడలేదు.

"అతడిని పిలిపించండి."

"ఆ అబ్బా యిక్కడ లేదు. నేను లతను తీసుకెళ్లిపోయిన కొన్నాళ్ల వరకూ లత కోసం ప్రయత్నించి వేరెబౌట్స్ దొరక్క తన దారేదో తను చూసుకుని వెళ్లిపోయినట్టు, ఇక ఆ అబ్బాయి బెడద లేదన్నట్టు నా ప్రయత్నాలు నాకు సాగించమని అప్పు డెప్పుడో ఓ సారి రాసింది అక్కయ్య." చెప్పాడు జ్యోతిప్రకాష్.

"ఇప్పు డతడు ఎక్క డున్నాడు?"

జ్యోతిప్రకాష్ మాట్లాడలేదు.

మృతురాలి తల్లి తండ్రి వేపు చూశాడు సెంథిల్.

## అదీ సున్నం వేయడం!

**టి**ఫిన్ చేసి కౌంటర్ దగ్గరకి వచ్చిన శంకరరావు ఆదుర్దాగా "సార్! నేను పర్స్ మర్చిపోయాను. బిల్లు రేపిస్తాను" అన్నాడు ప్రొప్రైయిటర్‌తో.

"అలాగే - అంతవరకు ఆ తువ్వాలు నా దగ్గరుంచు" అని శంకరరావు భుజం మీది టవల్ లాక్కున్నాడు ప్రొప్రయిటర్.

శంకరరావు వెళ్లిపోయాడు.

"సార్! వాష్ బేసిన్ పక్క నున్న టవల్ కనిపించడం లేదు." ప్రొప్రయిటర్ దగ్గరకు వచ్చి చెప్పాడు సర్వర్.

పద్మశ్రీ [మాణిక్యారం]

"ఏమో.... అప్పుడు అలా వెళ్లిన వాడు ఎన్నిసార్లు రమ్మని రాసినా రాకపోయేసరికి ఇంట్లో వాళ్లే వెళ్లి ఆ అబ్బాయి నోసారి చూసొచ్చారని ఆ మధ్య వాళ్ల పనిమనిషి చెప్పింది." చెప్పింది మృతురాలి తల్లి.

"మీరు పిల్ల నివ్వబోయిన వాళ్లకి ఆ ఎఫైర్ గూర్చి తెలుసా?" పెద్దాయన వేపు చూశాడు సెంథిల్.

"తెలును. నేనే చెప్పాను. ఈ ఏరియాలో అందరికీ ఈ ఎఫైర్ గూర్చి తెలును. ఎవరైనా నోరు జారితే పిల్ల జీవితం పాడవుతుందని ముందుగా చెప్పాకే వాళ్ల కే అభ్యంతరం లేకపోయినాకే ఈ మ్యాచ్ సెటిల్ చేసింది." జ్యోతిప్రకాష్ చెప్పాడు.

"మృతురాలికి కాబోయే మామగారిని పిలిపించండి." అడిగాడు ఎస్సై.

జ్యోతిప్రకాష్ బయట కెళ్లాడు.

"మీ బావమరిదిపై మీ అభిప్రాయం?" మృతురాలు తండ్రిని అడిగాడు సెంథిల్. ఆయన అర్థంకాక భార్య వేపు చూశాడు. ఆవిడ అర్థం కాక ఎస్సై వేపు చూసింది.

"మీకు ఇంకా అన్నదమ్ము లున్నా కేవలం ఇతడే మీకు తలలో నాల్కలా ఉండటం చూస్తే..." అడిగాడు సెంథిల్.

"వాడికి చాలా కాలం సరైన సంపాదన లేక ఎవరూ పిల్లనివ్వకపోవటం చూసి నేనే డబ్బు సహాయం చేసి వ్యాపారం పెట్టిస్తే అది లాభించి రావటంతో వాడికి నే నన్నా నా మాటన్నా గురి." చెప్పిం దావిడ.

"పైక మిచ్చి జీవితంలో పైకి తెచ్చిన మీరే కూతుర్నిచ్చి ఇంటివాడ్ని చెయ్యకుండా పరాయి వాడి నెందుకు చేశారు?" ఆవిడ వేపే చూస్తూ అడిగాడు సెంథిల్.

ఆవిడ మౌనం వహించింది.

ఆ మౌనం అతడి ఊహకు ఊపిరి నిచ్చింది.

"ఈ అమ్మాయినేనా అతడు పెళ్లి చేసుకుంటానని అడిగింది" అడిగాడు సెంథిల్.

అవునన్నట్టు చూసి, "కాని ఈయనకే ఇష్టం లేకపోయింది. వాడికి, అమ్మాయికి వయసు తేడా ఎక్కువ వచ్చి వరహీనం అవుతుందని కాదన్నారు."

తన ఊహ తప్పుకాకుండా అక్కడే ఏదో ఆధారం దొరకబోతున్నట్టు ఆ కోణాన్నే ఎన్నుకోజూశాడు సెంథిల్.

ఈలోగా పెళ్లికొడుకు తండ్రిని వెంటపెట్టుకొచ్చాడు జ్యోతిప్రకాష్. అతడిని ఫార్మల్‌గా ప్రశ్నించాడు సెంథిల్.

"మృతురాలికి ముందే మరో అబ్బాయితో ప్రేమ వ్యవహారం ఉందని మీకు తెలుసా?"

"తెలుసండి."

"తెలిసీ మీ కుర్రాడి కెలా చేసుకుందా మనుకున్నారు?"

"మీకు తెలియందే ముందండీ... ఈ రోజుల్లో పిల్లలకి ప్రేమ ఫ్యాషనై పోయింది. ఆ మాటకొస్తే మా వాడూ ప్రేమంటూ వంటి మీదికి ముప్పై ఏళ్లు తెచ్చుకున్నాడు. చివరికి ఆ పిల్ల వీడికంటే మంచి సంబంధం రావటంతో వీడికి చెయ్యిచ్చి మరొకడి చెయ్యందుకుని వెళ్లిపోవటంతో ముందంతా లవ్వే లవ్వే అన్నవాడు తరువాత లబోదిబో మంటూ చివరికి అమ్మో అబ్బో అంటూ మా దారి కొచ్చాడు. అందుకే ఈ పిల్ల ప్రేమ విషయంలో మా కంత అభ్యంతరం లేకపోయింది" ఇదంతా మామూలే అనేట్టు ఈజీగా చెప్పా డా పెద్దాయన.

"ఈ సంబంధం చేసుకోటానికి కట్నం ఎంత తీసుకుంటున్నారు?" సూటిగా అడిగాడు సెంథిల్.

అవతలి వ్యక్తి మొహంలో భయం తొంగి చూసింది.

"ఫర్లేదు చెప్పండి.. చెప్పటం వలన మీ కొచ్చే అపాయం ఏం లేదు." అభయం ఇస్తున్నట్టుగా అన్నాడు సెంథిల్.

"రెండు లక్షలు" భయపడుతూనే చెప్పాడు అవతల వ్యక్తి.

"ఆడపిల్లలు ప్రేమలో పడటమే మగపిల్ల లున్న తండ్రులకి లాభదాయకమేమో." అతడి వేపే చూస్తూ అని - "ఈ ప్రేమ విషయం మీ అబ్బాయికి తెలుసా?" అడిగాడు సెంథిల్.

"తెలీదు. చెప్పలేదు." పెద్దాయన తలదించుకున్నాడు.

"ఎందుకని?"

"ఎంతో వెతికిన మీదట ఈ ఒక్కలోపం తప్పితే మాకు అన్ని రకాలుగా సరిపడిన సంబంధం ఇది. కుర్రా డసలే ఆ పిల్లెవరో మోసం చేసిన మూడ్‌లో ఆడపిల్లలంటేనే మండిపడుతున్నాడు. పెళ్లి చేసి పడేస్తే వాడే తేరుకుంటా డనుకున్నాం. ఇప్పుడు ఇలా జరగటంతో మరింత దిగజారిపోయినట్లు కనిపిస్తున్నాడు." ఆ పెద్ద మనిషి తన బాధ వెళ్లబెట్టుకో జూశాడు.

"మీ అబ్బాయి నోసారి పిలిపిస్తారా?" అడిగాడు సెంథిల్.

జ్యోతిప్రకాష్ బయట కెళ్లి రెండు నిమిషాల్లో ఓ యువకుడ్ని వెంట పెట్టుకొచ్చాడు. చూడగానే తన వయసువాడే అనుకున్నాడు సెంథిల్.

పెళ్లికొడుకుగా వెలగవలసిన వాడు ఆర్డినరీ దుస్తుల్లో కాజుయల్ స్లిప్పర్లో జరిగిన సంఘటనతో మనిషి బాగా నలిగిపోయినట్లు కనిపించాయి. అతడిని కదిపితే బరస్టయ్యేలా కనిపించటంతో అతడినేం ప్రశ్నించటానికి సెంథిల్‌కి మనస్కరించలేదు.

సెంథిల్ రిస్ట్‌వాచ్ వంక చూసుకున్నాడు. తనక్కడి కొచ్చి గంట సేపయిం దనుకున్నాడు. లేచి బయలుదేరబోతున్నంతలో హాల్లో ఫోన్ మోగింది.

జ్యోతిప్రకాష్ రిసీవ్ చేసుకుని "సర్ మీకే..." చెప్పాడు.

సెంథిల్ అందుకుని "ఎస్... స్పీకింగ్..." చెప్పాడు.

"సర్! సెంట్ థామస్ మౌంట్ స్టేషన్లో ప్లాట్‌ఫాంపై ఓ యువకుడు తాగి పడుంటే అరెస్ట్ చేసి పట్టుకొచ్చాం. అతడు తొడుక్కున్న బూట్లు అడుగుభాగం ఇందాక మనం సంఘటనా స్థలంలో చూసిన అచ్చులతో సరిపడటంతో మీకు ఫోన్ చేస్తున్నాను." చెప్పాడు కానిస్టేబుల్ సెల్వం.

"గుడ్ నే నిప్పుడే బయలుదేరి వస్తున్నా" చెప్పి జ్యోతిప్రకాష్‌ని వెంట పెట్టుకుని జీప్‌లో కానిస్టేబుల్‌తో సహా బయలుదేరాడు ఎస్సై సెంథిల్.

అయిదు నిముషాల్లో స్టేషనుకు చేరుకుంది జీప్.

లోపలి కెళ్లి చూశాడు ఎస్సై సెంథిల్. బెంచిపై తన ఈడు కుర్రాడు పడుకోపెట్టబడి ఉన్నాడు. కణతకు పెద్ద దెబ్బ తగిలి బాగా రక్తం పోయినట్లు అతడి జుట్టు, బట్టలు చెబుతున్నాయి. ఇన్‌స్పెక్టర్‌తో వచ్చిన జ్యోతిప్రకాష్ యువకుడ్ని గుర్తు పట్టాడు.

"సర్... ఈ అబ్బాయి సుశాంత్!" చెప్పాడు జ్యోతిప్రకాష్.

"సుశాంత్ అంటే?"

"పక్కింటి అబ్బాయి. అదే సర్.. లత లవర్." గాబరాగా చెప్పాడు జ్యోతిప్రకాష్.

సెంథిల్ భృకుటి ముడిపడింది.

సుశాంత్‌ని జీప్‌లో పడుకోపెట్టించి ఇద్దరు కానిస్టేబుల్స్, జ్యోతిప్రకాష్‌తో సహా గవర్నమెంటు హాస్పిటల్ వేపు బయలుదేరాడు సెంథిల్.

కణతకు ఆరు కుట్లు పడ్డాక గంట తరువాత తెలివిలోనికొచ్చా డా యువకుడు. మందు మత్తులో ఉండటంతో అదనంగా ఎనస్తీషియా అవసరం లేకపోయింది.

కళ్లు తెరచి చూడగానే బెడ్ పక్కన కుర్చీల్లో డాక్టర్, ఇన్‌స్పెక్టర్ కనిపించి త నెక్కడుంది అర్థం చేసుకున్నా డా యువకుడు.

"మీ పేరు?" అడిగాడు సెంథిల్.

"సుశాంత్." చెప్పా డా యువకుడు.

"ఈ దెబ్బ ఎలా తగిలింది?"

జరిగింది జ్ఞాపకం వచ్చి సుశాంత్ బరస్టయ్యాడు.

"మోసపోయాను ఇన్‌స్పెక్టర్... ఎప్పటికైనా నాదానిగా వస్తుందని తను లేని చోట ఉండలేక ఈ రొదిలి ఉద్యోగం చూసుకుని అనుక్షణం తన కోసం కలలు కంటూ తన తలపులతో ఊపిరి తీసుకుంటుంటే, ఆ ఊపిరిని ఉలిపిరి కాగితంలా ఊది పారేసింది. చావటానికి ధైర్యం చాలక ధైర్యం కోసం గొంతు వరకూ తాగి ఏ లోకల్ కిందనో పడదామని వస్తూ వళ్లు తెలియని మత్తులో బ్రిడ్జి మెట్లపై నుండి జారి ప్లాట్‌ఫాం మీదికి దొర్లిపోయాను. ఏ మట్టుకో తలకొట్టుకున్నట్టుంది. స్పృహ తప్పింది."



## వార్త కోసం

"అసెంబ్లీ హాల్లో కాలుజారి పడి పది రోజులైందిగా? బాధ ఇంకా తగ్గలేదాండీ కాలు కుంటుతూనే ఉన్నారు?" అడిగింది భార్య.

"అబ్బే ఆ నొప్పి తగ్గి వారం రోజు లయింది గానీ, అసెంబ్లీ హాల్లో పడ్డ వార్త, ఫోటో ఇంకా పేపర్లో పడలేదని" చెప్పాడు మంత్రి వ్యామోహం.

శ్రీకొండ [ఎర్రబోడు]

సెంథిల్‌కి అతడు నిజమే చెప్తున్నాడని ఎందుకో అనిపించింది. అలా సుశాంత్ అడక్కుండానే ఇన్‌ఫర్మేషన్ అంత ఇచ్చేస్తుండటంతో సెంథిల్ రిలీఫ్‌గా ఫీలయ్యాడు. తన ఈడు వాళ్లని సాధారణంగా తన దృక్పథంతోనే చూస్తాడు. అదే ఈ కేసులో అతడి నుండి నేరస్తుడ్ని దాటించేస్తుంది.

"మీరు ప్రేమించింది లతనేనా?" అడిగాడు సెంథిల్.

"అవూ సర్..." చెప్పి అంతలోనే "మీ కెలా తెలుసు?" అడిగాడు సుశాంత్.

"ఇందాక పెళ్లి పందిట్లో లతతో మిమ్మల్ని చూశాను.' సుశాంత్‌వేపే చూస్తూ అన్నాడు సెంథిల్.

సుశాంత్‌లో పెద్ద మార్పేం లేదు. జరిగింది చెప్పసాగాడు.

"తన పెళ్లి విషయం చాలా రహస్యంగా ఉంచారట. పెళ్లి ముందు రోజు వరక్కూడా చుట్టు పక్కల ఎవరికీ తెలియదట. తెలిసిన వెంటనే ఫ్రెం డొకడు ఫోన్ చేస్తే లతకు ఇష్టం లేకుండా బలవంతపు పెళ్లి చేస్తున్నారని లత వచ్చేస్తానంటే తీసుకుపోదామని బెంగుళూరు నుండి అప్పుడే వచ్చాను. నే నిలా వచ్చినట్లు మా ఇంట్లో కూడా తెలియదు."

"మీ రంటున్నట్టుగా మీ ఫ్రెండ్‌తో లతకు చెప్పించారా?"

"లేదు."

"మరెలా తనసంత రహస్యంగా కలుసుకోగలిగారు?"

"రహస్యం ఏం లేదు సర్. అందరి మధ్యలోంచే లత ఉన్న చోటు కెళ్లాను. తను నన్ను చూసి అక్కడున్న వాళ్లకి బాత్‌రూంకి వెళ్లొస్తానని చెప్పి వెళ్లి ఇంటి పక్కన చీకట్లో నిల్చుంది. తను నా కోసమే అలా చేసిందని అర్థమై వెళ్లి మాట్లాడాను."

"మిమ్మల్ని ఆ ఇంట్లో వాళ్లెవరూ చూడలేదా?"

"ఏమో... ఎవరి గొడవలో వాళ్లున్నట్టున్నారు. పైగా నాకు తెలిసి నే నలా వస్తానని వాళ్లూ ఊహించి ఉండరు."

"లతతో ఏం మాట్లాడారు?"

తను నాతో వచ్చెయ్యటానికి నిర్ణయించుకుని అక్క డలా ఎదురుచూస్తుందని దగ్గర కెళ్లి 'పద' మంటూ ముందుకు అడుగు వెయ్యబోతే 'ఎక్కడికి?' అనడిగి జర్క్ ఇచ్చింది.

"అవును... ఎక్కడికని మీ ఉద్దేశ్యం?" అడిగాడు సెంథిల్.

"మా ఇంటికే."

"అలా పెళ్లి పందిట్లోంచి తీసుకెళ్తే గొడవ అవుతుందని తెలీదా?"

"తను నాతో వచ్చెయ్యా లనుకున్నప్పుడు మాకు కావలసింది అదేగా."

"కాని... అందుకు ఆ అమ్మాయి ఒప్పుకుని ఉండదు." సాలోచనగా అన్నాడు సెంథిల్.

'అవూ, సార్!" ఆగి - "న న్నక్కడ చూశా నన్నారు. మా సంభాషణ విన్నారా?" అడిగాడు సుశాంత్.

"లేదు. ఎక్స్‌పెక్ట్ చేశాను. చెప్పండి." అడగకపోయినా తన బాధని మరొకరితో పంచుకునే మూడ్‌లో సుశాంత్ ఉన్నాడని గ్రహించి అతడి కథలోంచి క్లూ ఎక్కడన్నా దొరుకుతుందేమోనని ప్రయత్నిస్తున్నాడు సెంథిల్.

లతతో తన సంభాషణను ఎస్సై కళ్ల ముందుంచాడు సుశాంత్.

"నిజంగా ఇంకోర్ని చేసుకోగలుగుతున్నావా?" నమ్మలేనట్టు లతతో అన్నాడు తను.

"ఏం చేసుకోటానికేం?" అభ్యంతర మేమిటన్నట్టు అడిగిం దామె.

"మన పరిచయం పెరిగిన మీదట నీ కోసం ఎంత చేశాను. అదంతా మరచిపోయి ..." - అలా అన్నప్పుడు తన గొంతు గాద్గదిక మయ్యింది. అందు కామె కూడా బాధపడినట్లుంది.

'నేనేం చెయ్యను. వాళ్ల కిష్టం లేదు. వాళ్లకు

[మిగతా 51వ పేజీలో]

[46వ పేజీ తరువాయి]

డబ్బుంది. వాళ్లిష్టం.'' తన అసమర్థతను వ్యక్తం చేసిం దామె.

''ఇదంతా ఎవరికో జరుగుతున్నట్టు మాట్లాడతా వేం?'' చిరాకు పడ్డాడు తను.

''మరెలా... ను వ్వంటే నా కెంత ఇష్టమో నీకు తెలుసు. వాళ్లకి వాళ్ల పరువు ముఖ్యం. నాకూ ఓ మనసుంటుందని, నా గూర్చి వాళ్లకి అక్కర్లేదు. నా చేతుల్లో ఏం లేదు. ఉన్న ఒక్క నన్ను ఎప్పుడో నీ కిచ్చుకున్నాను. వాళ్లకి అది పట్టదు. ఏం చేస్తాం. అందుకే నన్ను నా అంతరాత్మను చంపుకున్నాను.'' ఏడ్చిం దామె.

''ఏడుపు సమస్యకు సొల్యూషన్ కాదని నీ కెప్పుడో చెప్పాను.' చిరాకుపడి 'ఇదంతా వాళ్లతో చెప్పకపోయావా?'' అడిగాడు తను.

''అమ్మతో చెప్పాను. సరైన సంపాదన లేక డబ్బు కోసం తెలివిగా నువ్వు నన్ను ఎరగా వాడుకోచూస్తున్నావని, మా వాళ్లలో తిరిగిన వాళ్లు తిరిగినా, కళ్లు తెరచి ఇంట్లో చూసిన సంబంధాలనే చేసుకుని సుఖపడుతున్నారని చెప్పి అంతా తనపై పెట్టెయ్యమంది. అంతగా అవసరమొస్తే తప్పుని కప్పటానికి అదనంగా ఒకటో రెండో లక్షలు విసిరేస్తానంది.''

''ఓహో డబ్బుందని చూసుకున్నా వన్నమాట.'' చురుగ్గా అన్నాడు తను.

''నాకు మాత్రం ఏం తక్కువ. ఈ డబ్బే కావాల్సి వస్తే వెతుకు - నా లాంటి దెక్కడున్నా దొరక్కపోదు.'' చురక తగిలించిం దామె.

''ఇదంతా ఎందుకు. ఒక్కమాటలో చెప్పు - వస్తావా, రావా?'' ఖండితంగా అడిగాడు తను.

''అవ్వదు.'' కచ్చితంగా చెప్పేసిం దామె.

మారు మాట్లాడకుండా వెనుతిరిగిపోయాడు తను.

సుశాంత్ విని ''మీరు మాట్లాడుకోవటం ఎవరైనా గమనించొచ్చనే ఆలోచన మీకు రాలేదా?'' అడిగాడు సెంథిల్.

''ఇదంతా ఎందు కడుగుతున్నారు? ఒకవేళ అలా ఎవరైనా విని, లత పెళ్లి ఆగిపోలేదు కదా' !' తన బాధంతా వెళ్లగ్రక్కాక అప్పుడొచ్చినట్టుంది ఆ అనుమానం.

''ఆగిపోయిందనుకుని చెప్పండి. అలా గమనించినట్టుగా మీరేమైనా ఫీలయ్యారా... బాగా గుర్తు తెచ్చుకోండి.''

ఎస్సై నుండి వచ్చిన ఆగిపోయిందన్న మాట సుశాంత్‌కి ఉత్సాహా న్నిచ్చినట్టయ్యింది. మెదడుని చురుగ్గా తయారు చేసి అయిదు నిముషాల తరువాత చెప్పాడు.

''లత చీకట్లో కెళ్లి నిల్చున్నాక తన వేపు నేను వెళ్లబోతుంటే నా వెనుక ఎవరో వచ్చినట్టుగా అనిపించింది. కాని, ఆ స్థితిలో నే నదంతా పట్టించుకోలేదు. లతతో మాట్లాడుతూ ఎందుకో ఓ సారి పక్కకు తిరిగి చూస్తే కాస్త దూరంలో ఎవరో ఉన్నట్టుగా అనిపించింది. మనిషి కనిపించలేదు కాని కాళ్లకు హవాయి చెప్పు లనుకుంటాను తెల్లగా కనిపించాయి. అది మరి నిజమా... మరి ఆ స్థితిలో భ్రమా... ఎవరున్నా నాకేం అనే భావంతో నేను మళ్లీ అటు చూడలేదు.''

ఎస్సై సెంథిల్ గది బయట ఉన్న కానిస్టేబుల్‌ని కేకేసి ఏదో చెప్పాడు.



## గోల్డ్ మెడల్

స్కూలుకి తీసుకెళ్లి డా. రాజశేఖర్ తండ్రి అక్కడున్న రెండు పెద్ద బోర్డ్స్ చూపాడట. ఒక దానిమీద క్లాస్ ఫస్ట్ వచ్చి గోల్డ్ మెడల్ పొందిన వారి పేర్లు సంవత్సర వారీగా రాశారు. మరొక దాని మీద ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ ఫస్టు వచ్చి గోల్డ్ మెడల్ పొందిన వారి పేర్లున్నాయి. ''నీ పేరు కూడా ఈ బోర్డుల మీద రాయించుకోవాలి'' అని ఆ తండ్రి హెచ్చరించాడట. ఎంత ప్రయత్నించినా రెండవ బోర్డు స్పోర్ట్స్ గోల్డుమెడలిస్టుగా పేరు రాయించుకోగలిగాడేగాని చదువులో రాలేకపోయింది. అందుకే ఫస్ట్ రాంక్ వచ్చిన పదవ తరగతి, ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థుల కిప్పుడు తను గోల్డ్‌మెడల్స్, సిల్వర్ మెడల్స్, బ్రాంజ్ మెడల్స్‌తోబాటు ·వేలు, 3 వేలు, 2 వేలు నగదు, సర్టిఫికెట్స్ ఇస్తున్నాడు. దానికి డా. రాజశేఖర్ ట్రస్ట్ ప్రారంభించాడు. ఉత్తమ జర్నలిస్టుకు కూడా మరో బంగారు పతకం, 5 వేలు నగదు ఇచ్చే సంప్రదాయం కూడా ఈ సంవత్సరం తన తృతీయ వివాహదినోత్సవ వేడుక సందర్భంగా ప్రారంభించాడు. 21 మంది స్టూడెంట్స్ ఈ సంవత్సరంలో ఈ బహుమతులు పొందగలిగారు.

-గౌతమ్

రెండు నిముషాల తరువాత కానిస్టేబుల్ జ్యోతిప్రకాష్ కాళ్ల కున్న హవాయ్ చెప్పులు ధరించి వచ్చాడు.

''ఇవేనా?'' సుశాంత్‌ని అడిగాడు సెంథిల్.

''ఇవే.. ఇలాంటివే.'' చెప్పాడు సుశాంత్.

కానిస్టేబుల్ వెళ్లిపోయాడు.

''సరే... రెస్ట్ తీసుకోండి. అవసరమొస్తే మళ్లీ కలుస్తాను.'' చెప్పి డాక్టర్‌తో సహా లేచాడు ఇన్‌స్పెక్టర్.

''సర్... లత... పెళ్లి...'' వెనుక నుండి వినిపించింది.

సుశాంత్‌ని స్టడీ చేశాక లత హత్య విషయం చెప్తే మరింత అప్‌సెట్ అవుతాడని మానవతా దృక్పథంతో ఆలోచించి మాట్లాడకుండా ముందుకు కదిలాడు సెంథిల్.

గది బయట కొచ్చాక డాక్టర్ తన రూం వేపు వెళ్లిపోయాడు.

కానిస్టేబుల్స్‌ని అక్కడే ఉంచి జ్యోతిప్రకాష్‌ని దూరంగా తీసుకెళ్లాడు సెంథిల్.

''అతడిని చూస్తే యోగ్యుడులానే అనిపిస్తున్నాడు. మీ అక్క, బావ దగ్గర ఇతడినే సజెస్ట్ చెయ్యకుండా వేరే సంబంధాల కోసం ఎందుకు వెతికారు?'' సుశాంత్‌పై అతడికేమైనా పర్సనల్ గ్రడ్జ్ ఉందేమో పట్టాలని చూశాడు ఎస్సై.

ఎస్సైకి బలమైన అనుమానమేదో బలపడిందని అప్పటికే భావించి ఉన్నాడేమో భయపడుతూ ఎక్కడా ఏం మడత పడకుండా ఉన్నదున్నట్టు చెప్పటానికే నిర్ణయించుకున్నాడు జ్యోతిప్రకాష్.

''మా బావ పిల్ల నడిగితే ఇవ్వకుండా చిన్నచూపు చూసిన దగ్గర నా అహం దెబ్బతింది. ఎక్క డన్నా దెబ్బకొడదామని అవకాశం కోసం ఎదురుచూశాను. సుశాంత్ గూర్చి లత మొత్తం చెప్పింది. పైసా ఆశించకుండా పిల్లను పువ్వులా చూసుకుంటాడని నాకు అర్థమయ్యింది. మీ రన్నట్టు ఆ కుర్రాడినే సజెస్ట్ చెయ్యవచ్చు. అలా చేస్తే మా బావకి మిగిల్చిన వాడినే అవుతాను కాని, గుండెను రగిల్చిన వాడి నవ్వను. అందుకే తంత్రంతో లత మనసు మార్చేసి కుతంత్రంతో తనకు మంచి చేస్తున్నట్టు వచ్చిన ప్రతి సంబంధాల వాళ్ల దగ్గరా తన గతాన్ని వెళ్లదీస్తూ వచ్చి కట్నం రేటు బాగా పెరిగిపోయేలా చేసి చివరికి మా బావకు కట్నం రూపేణా బాగా వదిలించి నాలోని విషాన్ని విదిలించాను.''

''మీరు చేసే వ్యాపార మేమిటి?'' అడిగాడు ఎస్సై.

జ్యోతి ప్రకాష్ మాట్లాడలేదు.

''స్మగ్లింగేనా?''


అవతలి వ్యక్తి మౌనాన్ని అంగీకారంగా తీసుకున్నాడు ఎస్సై.

''అయితే లతను మీరు చంపలేదంటారు.'' కటువుగా అడిగాడు ఎస్సై.

''నన్ను నమ్మండి...'' ఏడుపు ముఖం పెట్టాడు జ్యోతిప్రకాష్.

అత డిచ్చిన ఇన్‌ఫర్మేషన్ అంతా చూస్తే నిజం చెపుతున్నట్టే అనిపిస్తుంది. అతడు ఒప్పుకున్నదాన్నిబట్టి అతడిపై స్మగ్లింగ్, చీటింగ్ కేసులు పెట్టొచ్చు. కాని సెంథిల్‌కి ఎందుకో

# తరాల అంతరం చెరిపేస్తున్న తల్లీ కూతుళ్లు



**జ్యోతిలక్ష్మి** చీరకట్టిందంటే ఆశ్చర్యపడవలసిన రోజులవి! తెలుగు చలన చిత్రాల్లో సెక్సీ నృత్యాలకు శ్రీకారం చుట్టిన జ్యోతిలక్ష్మి చాలా కాలంగా తెలుగు ప్రేక్షకులకు దూరమైంది. 'వద్దాది' శృంగారాంగనలాగా ఫిజిక్‌ను కాపాడుకున్న జ్యోతిలక్ష్మి 1992లో ఇ.వి.వి.సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన '420' చిత్రంలో కనిపించి మళ్లీ రెండేళ్లు తెలుగు ప్రేక్షకులకు దూరమైంది.

ఆ జ్యోతిలక్ష్మి మళ్లీ అదే ఫిజిక్‌తో, అదే ఆకర్షణతో ఎల్.వి.ఎస్.ప్రొడక్షన్స్ వారి తొలి చిత్రంలో నటించడం ద్వారా ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

జ్యోతిలక్ష్మికి ఇప్పుడు కథానాయిక కాదగిన ఈడున్న కుమార్తె ఉంది. ఆమె పేరు జ్యోతి మీనా. రెండు తమిళ చిత్రాల్లో నటిస్తోంది. తెలుగు చిత్రాల్లో కూడా జ్యోతిమీనాను పరిచయం చెయ్యాలన్న ఆశ జ్యోతిలక్ష్మికి కలిగింది. ఎల్.వి.ఎస్. ప్రొడక్షన్స్ చిత్రం షూటింగ్‌కు కుమార్తెను కూడా వెంట తీసుకువచ్చిన జ్యోతిలక్ష్మి తానెప్పుడూ సినిమాలకు దూరం కాలేదంది.

వివాహం అయిన తర్వాత కూడా తాను సినిమాలు మానేయలేదనీ, తన శరీర తత్వాన్నిబట్టి గర్భవతిగా ఉన్నప్పుడు కూడా తన పొట్ట పలుదగా ఉండలేదు గనుక, ప్రసవసమయం, బాలింత సమయం మూణ్ణెల్లు తప్ప చిత్ర రంగానికి దూరంగా ఉండనేలేదని చెప్పింది.

మలయాళం, తమిళం, కన్నడం, తెలుగు సినిమాల్లో దాదాపు 500 చిత్రాల్లో శృంగారం ఒలికించిన జ్యోతిలక్ష్మి తన కుమార్తె జ్యోతి మీనాను తారాపథానికి నడిపిస్తోంది.

జ్యోతిమీనా భరతనాట్యం, కూచిపూడి నృత్యం, జానపద నృత్యం, పాశ్చాత్య నృత్యం - అన్నీ చేయగలదనీ, డాన్స్‌మాస్టర్ కళ దగ్గర సినిమా నృత్యం అభ్యసిస్తోందనీ జ్యోతిలక్ష్మి మూడు హిందీ సినిమాల్లో కూడా నటించింది. అవి 'పాయల్‌కీ ఝన్‌కార్, రాణీ అవుర్ జానీ, గురు ఔర్ ఛేలా'

జ్యోతిలక్ష్మి లేని తెలుగు సినిమా లేదన్న రోజుల్లోంచి క్రమంగా సెక్సీ తారల సంఖ్య పెరగడంతో ఆమె తెలుగు ప్రేక్షకులకు కనుమరుగైంది.

ఎల్.వి.ఎస్.ప్రొడక్షన్స్ చిత్రంలో ఓ ప్రౌఢకన్యగా నటిస్తున్న జ్యోతిలక్ష్మి తెలుగు చిత్రాల్లో కూడా నటించడానికి ఇప్పుడైనా సిద్ధమేనంది.

"పాత్రలు పోషిస్తారా? సెక్సీ డాన్సులు చేస్తారా?"

"ఎలా కోరితే అలా" అంది నవ్వుతూ.

"సెక్స్ గుప్పించాల్సిన పాత్ర లిచ్చినప్పటికీ చేస్తాను. సీరియస్‌గా ఉండే పాత్రలయినా సరే ఒప్పిస్తాను. ఇదివరలో నేను చేసినట్లు సెక్సీ డాన్స్ నంబర్లయినా ఒప్పుకుంటాను. నేను వృత్తి రీత్యా నటిని. ఏ పాత్రలో .రంగరిస్తే ఆ రంగులో కనిపించగలను" అని వివరించింది జ్యోతిలక్ష్మి.

మొదట్లో మలయాళ, తమిళ చిత్రాల్లో మంచి పాత్రలే పోషించింది. తెలుగులో 'పెద్దక్కయ్య' సినిమాతో ఆమెకు 'సెక్స్ సింబల్' అన్న ముద్ర పడింది. డాన్స్ స్టార్‌గా రాణించింది. హీరోలతోనూ శృంగారం ఒలికించింది. హాస్యనటులతోనూ సెక్స్ పలికించింది.

ఏమీ మార్పులేని పలుకు, కులుకు, తళుకులతో మళ్లీ కనిపించబోతున్న జ్యోతిలక్ష్మి "ఏ రకం పాత్ర పోషించమంటే అలా ఒప్పిస్తాను" అని ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో చెప్పినది.

జ్యోతిమీనా కూడా తల్లి జ్యోతిలక్ష్మి నటించిన సినిమాలు, చేసిన డాన్సులూ చూశాననీ, ఆమె ప్రతిభ వల్ల, నృత్య కౌశలం వల్ల తనకు అభిమానం, గౌరవం ఏర్పడ్డాయనీ చెప్పింది.

జ్యోతి మీనా కూడా గ్రామీణ బాలిక పాత్రయినా, ఆధునిక పట్టణ యువతి పాత్రయినా చేస్తాననీ అన్ని హావభావాలనూ ఒప్పిస్తాననీ, తల్లి ఆశీర్వాదాలు తనకున్నాయనీ అంది.

ఇక తల్లీకూతుళ్లు తరాల అంతరాన్ని చెరిపేసి చిత్ర రంగంలో మళ్లీ ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టిస్తారేమో!

రవి

---

అతడిపై ఇంకా అనుమానంగా ఉంది. అవకాశం కూడా అతడివైపే ఎక్కువ కనిపిస్తుంది. ఎటూ తేల్చుకోలేక అతడిని ఉండమని చెప్పి డాక్టర్ ఉన్న గది కేసి వెళ్లాడు సెంథిల్.

"ఏంటి.. బాగా టైరైనట్టు కనిపిస్తున్నావ్. టీ తాగుతావా?" అడిగాడు డా. దామోదరన్.

"ఇవ్వు!" డాక్టర్ ఎదుట కుర్చీలో రిలాక్స్‌గా కూర్చున్నాడు ఎస్సై సెంథిల్.

సెంథిల్, దామోదరన్ మంచి స్నేహితులు. చాలా రోజుల తరువాత ఆ ఇద్దరినీ ఆ రోజు డ్యూటీ కలిపింది.

"నీ ప్రమోషన్ సంగతేమయ్యింది?" అడిగాడు సెంథిల్.

డా. దామోదరన్ ఈ మధ్యే సైక్రియాట్రీ పి.జి. చేసి ప్రమోషన్ కోసం చూస్తున్నాడు.

జవాబుగా నవ్వేసి ఫ్లాస్కులోంచి టీ వంచుతూ 'ఏమిటి కేసు?' అడిగాడు డా. దామోదరన్.

టీ తాగుతూ మొత్తం వివరించాడు సెంథిల్.

అంతా విని తన సైక్రియాట్రిస్ట్ బుర్రతో ఓ ఆధారాన్ని సూచించి సూక్ష్మంగా విశ్లేషించాడు దామోదరన్. ఆ కోణంలోంచి ఆలోచించి చూస్తే సెంథిల్‌కి కేసు మొత్తం మంచు విడిపోయినట్టుగా విడిపోయింది.

వెంటనే జ్యోతిప్రకాష్‌ని వెంటపెట్టుకెళ్లి పెళ్లికొడుకుని అరెస్టు చేసి తీసుకొచ్చాడు సెంథిల్. పెద్ద కష్టపడకుండానే నేరం ఒప్పుకున్నాడు పెళ్లికొడుకు.

"ముహూర్తం దగ్గరవుతుండటంతో ఈ బట్టలు మార్చి సూటు తొడుక్కునేందుకు ముందు బాత్‌రూంకి వెళ్లి వస్తుండగా అటుగా వస్తూ చీకట్లో కెళ్లి నిల్చున్న లతను ఓ యువకుడు అనుసరించటం చూసి అనుమాన మొచ్చి వెంబడిపడి వెళ్లాను. వాళ్ల సంభాషణ వింటున్న కొద్దీ మెల్లమెల్లగా నా పిడికిలి బిగుసుకోసాగింది.

"మగాళ్లంటే అంత చులకనా. వీడికి మనసిచ్చి మెరుగైన వాడు కనిపిస్తే వాడి మనిషిగా పోతుం దొకతి. వీడికి తనువిచ్చి మరొకడిని డబ్బుతో కొని మనువాడుతుం దొకతి. తప్పుని కప్పటానికి కుక్కకు బిస్కట్లు విసిరినట్లు లక్షల్ని విసురుతుం దొకతి. మగాడంటే ఇంత చిన్న చూపా.. ఎక్కడుంది మగాడి అస్థిత్వం? కానుకు అమ్ముడుపడిపోవటమేనా ఈ దుస్థితికి కారణం. అయితే వద్దు. నా కీ లక్ష లొద్దు. నీతిలేని నాతి నా కొద్దు. కట్టుకుందుకు పట్టు చీరెలు, పెట్టుకుందుకు పెట్టెడు నగలు ఉంటే మొగుడనే మగాడు ఎవడైనా ఒకటే అనుకుని శీలానికి విలువ ఇవ్వకుండా శిలలా ఎవడి పక్కనన్నా పడుకోటానికి సిద్ధపడే ఆడదాన్ని బ్రతకనివ్వకూడదు. అందుకే... అందుకే చంపేశాను."

అదేరకమైన ఉన్మాదంతో చెప్పుకుపోయా డా యువకుడు.

అతడి మానసిక స్థితికి జాలిపడటం మించి ఏం చెయ్యలేకపోయాడు సెంథిల్. అతడిపై హత్యానేరం రికార్డ్ చేసి కోర్టుకు హాజరుపరిచేందుకు నిర్బంధంలోనికి తీసుకుంటూ అప్పుడు చూశాడు జ్యోతిప్రకాష్ తొడుక్కున్న చెప్పులు, హంతకుడి కాళ్లకు స్లిప్పర్లు ఒకే కంపెనీవి కావటం.

ఓ నిండు ప్రాణాన్ని - ఓ నిండు జీవితాన్ని బలి తీసుకున్న ఆ కాళరాత్రి కాలగర్భంలో కలిపేస్తూ తూర్పున వెలుగు పొడచూపుతుండగా ఎస్సై సెంథిల్ తన స్నేహితుడు డా. దామోదరన్ సైక్రియాట్రిస్ట్‌గా ఆధారాన్ని సూచిస్తూ ఇచ్చిన చిన్న విశ్లేషణ గుర్తు చేసుకున్నాడు.

"ఒకడికి తను ఏచ్చి మను వాడడానికి తనని కొనజూసే ఆడది కళ్లపడితే ఏ మగాడూ నిగ్రహం వహించలేడు. ఈ కేసులో పెళ్లికొడుకు తండ్రి చెప్పినదాన్నిబట్టి, ప్రేయసి చెయ్యిచ్చి తనకంటే బెటర్ పర్సన్‌తో వెళ్లిపోయిన దగ్గర పెళ్లికొడుకు అహం దెబ్బతిని ఆడపిల్లంటేనే ఆగ్రహించి ఉన్నాడేమో.. ఆ స్థితిలో భార్య కాబోయే లతని గూర్చి నిజం తెలిస్తే ఉన్మాదే అవుతాడు. అతడి నోసారి కదిపి చూడు... నేరస్థు డతడే అయితే ని న్నెక్కువ ఇబ్బంది పెట్టడు.. జీవితమే పోయిం దనుకున్నవాడు భవితకై వెరవడు..."

స్నేహితుడికి కృతజ్ఞత చెప్పేందుకు ఫోన్ ఎత్తాడు సెంథిల్.

●